క్లుప్తంగా

కావూరులో ఘనంగా బాలికా దినోత్సవం



చెరుకుపల్లి: బాలికలు బాలురతో పాటు అన్ని రంగాల్లో రాణిస్తు ముందుకు సాగాలని జర్పం చ్ జ్యోతి అన్నారు. శుక్రవారం మండలంలోని కావూరు ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు, కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా జ్యోతి హాజరై మాట్లాడుతూ బాలికలు విద్యతో పాటు అన్ని రంగాల పట్ల అవగాహన తెలుసుకుని రాణిం చాలన్నారు. అనంతరం బాలికలకు పాఠశాల లో డిబేటింగ్, ఎస్సే రైటింగ్ నిర్వహించి బహు మతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠ శాల హెచ్ఎం వనజాక్షి, ఐసీడీఎస్ సూపర్వై జర్ కె.వి.సుబ్బమ్మ, ధనలక్ష్మీ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 40 మందికి ఉద్యోగావకాశం



నగరం: స్థానిక ఎస్వీఆర్ఎం కళాశాలలో శుక్ర వారం దివీస్ లాబోరేటరీస్ ఆధ్వర్యంలో జరిగిన జాబ్‌మేళాలో 40 మందికి ఉద్యోగావకాశాలు కల్పించినట్లు కరస్పాండెంట్ వి.బుచ్చియ్య చౌదరి చెప్పారు. కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాను ఆయన పర్యవేక్షించి మాట్లా డారు. తీరప్రాంతంలోని నిరుద్యోగ యువతి, యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించేం దుకు జాబ్‌మేళాను ఏర్పాటు చేసినట్లు తెలి పారు. జాబ్‌మేళాలో 60 మంది పాల్గొనగా తొలివిడతలో 12 మందిని ఎంపిక చేసి నియా మక పత్రాలను అందజేశామన్నారు. మరో 28 మందికి 2026 ఫిబ్రవరిలో నియామక పత్రాలను అందజేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరికృష్ణ, కంప్యూ టర్ సైన్స్ హెచ్‌వోడీ సజ్జా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సినీజగత్తులో ధృవతార సాలూరి రాజేశ్వరరావు

జయంతి సభలో డాక్టర్ కె.రామరాజు



తెనాలి: ది తెనాలి కల్చరల్ ఫిలిం సొసైటీ ఆధ్వ ర్యంలో శుక్రవారం ప్రముఖ సినీ సంగీత దర్శ కుడు సాలూరి రాజేశ్వరరావు జయంతిని నిర్వ హించారు. స్థానిక నాజరుపేటలోని వివేక మహిళా కాలేజీ ప్రాంగణంలో ఏర్పాటైన సభకు సొసైటీ కార్యదర్శి బొల్లిముంత కృష్ణ అధ్యక్షత వహించారు. గేయరచయిత డాక్టర్ కె.రామరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సాలూరి రాజేశ్వ రరావు సంగీత ప్రతిభను సోదాహరణంగా వివరి స్తూ, ఆయన సినీజగత్తులో ధృవతారగా నిలిచార ని చెప్పారు. నాలుగు దశాబ్దాలపాటు ఆయన సంగీతం సమకూర్చిన వందకు పైగా సినిమా ల్లోని పాటలు ఇప్పటికీ ప్రజల ఆదరణ పొందు తున్నటుట గుర్తుచేశారు. సాలూరి సొంత హార్మో నియంను బహుమతిగా పొందిన సంగీత దర్శ కుడు, సొసైటీ కార్యదర్శి బొల్లిముంత కృష్ణను సత్కరించారు. తొలుత రాజేశ్వరరావు చిత్రపటా నికి పుష్పాంజలి ఘటించారు. సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ రావిపాటి వీరనారాయణరావు, మురళి, రాంబాబు, నవీన్, గణేష్ పాల్గొన్నారు.

ఆరంభమైన ప్రతిష్టా మహోత్సవం

తెనాలి: పట్టణ నాజరుపేటలోని శ్రీ శృంగేరీ శ్రీవిరూపాక్ష పీఠపరిపాలిత శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో గాలిగోపురం, కలశ ప్రతిష్ఠాపన మహోత్సవాలు శుక్రవారం ఆరం భించారు. తూర్పువైపున నూతనంగా నిర్మిం చిన గాలిగోపురం, కలశ ప్రతిష్ఠాపన శనివారం ఉదయం 9.09 గంటలకు శ్రీశృంగేరీ విరూపాక్ష పీఠపాలిత శ్రీపరశివానంద భారతిస్వామిచే జరగనున్న విషయం తెలిసిందే. ఇందుకోసం శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజాకార్యక్ర మాలను జరిపారు. కలశాభిషేకం నిర్వహిం చారు. ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కె.చంద్రశేఖర రెడ్డి పర్యవేక్షించారు.

అందరికీ ఆరోగ్య బీమా అవసరం

కొల్లిపర: ప్రతి ఒక్కరు ఆరోగ్య బీమా చేయిం చుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు వచ్చిన ప్పుడు ఎటువంటి రూపాయి కట్టకుండా పూర్తి స్థాయిలో వైద్యం తీసుకోవచ్చని ఎంపీపీ పద్మా వతి, ఎంపీడీవో విజయలక్ష్మీ సూచించారు. శుక్ర వారం స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో సర్పంచులకు ఉపసర్పంచులకు పం చాయతీ కార్యదర్శులకు కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమంపై మూడు రోజుల ట్రైనింగ్ కార్య క్రమాన్ని ప్రారంభించారు. హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకోవడం వల్ల ఎటువంటి ఆరోగ్య సమస్య లు వచ్చిన ఐదు లక్షల వరకు వైద్యం చేయిం చుకోవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ భార్గవ్, ఈవో మూర్తి, సర్పం చులు ఎంపీటీసీలు కార్యదర్శులు పాల్గొన్నారు.

ఈ వరంలో మురికికూపాలు అనంతం !

ప్రజలు ఉండటానికి కనీస వసతులు కల్పించాల్సిన బాధ్యత పాలక పెద్దలదే. వాటిని సమకూర్చాల్సిన వారే విస్మరిస్తే ప్రజా జీవనం ఎంత దుర్భరంగా ఉంటుం దీ అన్నదానికి ఉదాహరణ అనంతవరం గ్రామమే. ఇక్కడి జనాలు మురికికూపా లతో కలసి జీవనం సాగిస్తున్నారంటే ఇక్కడి పరిస్థితి ఎంత దుర్భరంగా ఉందో చెప్పనవసరం లేదు. తమ ప్రాంతంపై యంత్రాంగం దృష్టిసారించకపోవడం పై ఆగ్రహం పెల్లుబుకుతోంది.

- పరిసరాల్లో భారీగా మురుగు నిల్వలు
- వర్షపు నీరు పోయే మార్గం లేక దుర్గంధం
- చీమకుట్టినట్లయినా లేని పంచాయతీ
- రోజుల తరబడి విజృంభిస్తున్న దోమలు
- మురుగు నీటిలోనే జనజీవనం



అనంతవరం ఎల్ఈ-2 పాఠశాల ఆవరణ వెంబడి భారీగా నిలిచి ఉన్న మురుగు నీరు



అనంతవరం ఎస్సీ ప్రాంతంలో గృహం చుట్టూ నెలల తరబడి దుర్గంధం వెదజల్లుతున్న మురుగు నీరు

కొల్లూరు: మురికి కూపాలు.. అపరిశుభ్ర వాతా వరణం నడుమ అనంతవరం వాసులు ప్రత్యక్ష నర కాన్ని చవిచూస్తున్నారు. పంచాయతీ యంత్రాంగం పారిశుద్ధ్య నిర్వహణలో అశ్రద్ధ చూపిస్తునానరు. దీంతో మేజరు పంచాయతీ మురికి కూపాలకు నిల యంగా మారింది. ఇక్కడ మురుగు కాల్వల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం కరవై మురుగునీటి కూపాల నడుమ ప్రజ లు దీనస్థితిలో జీవనం గడుపుతున్నారు. జనావా సాలు, ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ స్థలాలు, రహ దారుల వెంబడి నెలల తరబడి వర్షపు నీరు నిలిచి పోయి మురుగు వాసనలతో కూడిన దుర్గంధం వెద జల్లుతున్నా పంచాయతీ యంత్రాంగం మాత్రం చీమ కుట్టినట్లయినా వ్యవహరించకపోవడంతో ప్రజల పాలిట శాపంగా మారింది. సుమారు నాలుగు నెలల నుంచి ఇదే పరిస్థితి కొనసాగు తున్నా, ఆయిల్ ఇంజన్ సాయంతో మురుగు నీటి నిల్వలను బయటకు మళ్లించడం, పరిసరాల పరిశు భ్రతపై దృష్టి సారించకుండా పంచాయతీ అధికారు లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో దోమలు విజృంభించి ప్రజలు అనారోగ్యాల బారిన పడుతు న్నారు. మురుగు నీటి నిల్వల కారణంగా విష సర్పాలు, కీటకాల బెడద సైతం ఎక్కువగా ఉండ టంతో ప్రజలు ఏ ముంపునకు గురికావాల్సి వస్తుం దోనన్న ఆందోళనతో కొట్టుమిట్టాడుతున్నారు. ఎల్ఈ-2 పాఠశాల ఆవరణతోపాటు, ఎస్సీ కాలనీ లలో పరిస్థితి మరింత దయనీయంగా ఉండటంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణం అధికారులు స్పందించి అనంతవరంలో పారిశుద్ధ్య పనులు చేపట్టడంతోపాటు, మురుగు నీటి నిల్వలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌తో తగ్గిన ధరలు



అవగాహన సదస్సులో ఎంపీడీవో సుదీప

కర్లపాలెం: కేంద్ర ప్రభుత్వం ఇటీవల జీఎస్టీ తగ్గిం చటం వలన నిత్యావసర సరుకుల ధరలతో పాటు ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు కూడా తగ్గాయని ఎం పీడీవో అద్దూరి శ్రీనివాసరావు చెప్పారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం వద్ద సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గించటం వలన అన్ని రకాల వస్తువుల ధరలు తగ్గటంతో సామాన్య ప్రజలకు అందుబాటు లోకి వచ్చాయని తెలిపారు. తహసీల్దార్ షాకీర్ పాషా మాట్లాడుతూ ఎప్పుడైతే వస్తువుల ధరలు తగ్గుతాయో అప్పుడు ప్రజలకు కొనుగోలు శక్తి పెరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏవో సుమంత్‌కుమార్, ఏఈవో ధనలక్ష్మి, మండల పరిషత్, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చుండూరు(వేమూరు): రాష్ట్ర వ్యాప్తంగా వస్తువులపై జీఎస్టీ తగ్గింపుపై అవగాహన సదస్సు నిర్వహిం చడం జరిగిందని ఎంపీడీవో సుదీప అన్నారు. మం డల పరిషత్ కార్యాలయంలో జీఎస్టీపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ పన్నులకు, శ్లాబ్‌లకు 0 శాతం నుంచి 5 శాతం వరకు తగ్గింపు చేయడం జరిగిందన్నారు. వస్తువుల తయారుదారులు, డీలర్లు ద్వారా ఎలక్ట్రానిక్ వస్తువుల ప్రదర్శన నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పరి పాలన అధికారి సుధారాణి, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుపై ప్రచారం జరగాలి

డిప్యూటీ కమిషనర్ మురళీకృష్ణ



బాపట్ల: జీఎస్టీ తగ్గింపుపై విస్తృతంగా ప్రచారం జరగాలని వాణిజ్య పన్నులశాఖ డిప్యూటీ కమి షనర్ మురళీకృష్ణ పేర్కొన్నారు. బాపట్ల కిర జా మార్చంట్స్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్ర వారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గృహోపకరణాలపై జీఎస్టీఏవిధంగా తగ్గించారనేది స్పష్టంగా వినియోగదారులకు తెలి యజేయాలని సూచించారు. వ్యాపారస్తులు ఈవిష యంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఏ వస్తువులపై జీఎస్టీ తగ్గించారనేది బోర్డుద్వారా విని యోగదారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రఘునా థ్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ఇంటూరులో మాజీ సుబేదార్ మేజర్‌కి సన్మానం



మస్తాన్‌ను సత్కరించిన గ్రామస్తులు

అమర్తలూరు(వేమూరు): భారత సైన్యంలో షేక్ మస్తాన్ వలీ అనేక పదవులు పొందడం జరిగిం దని సీనియర్ న్యాయవాది గుమ్మడి రవి రాజా అన్నారు. రక్షణ దళంలో సుబేదార్ మేజరుగా సేవలు అందించడం జరిగిందన్నారు. అమర్త లూరు మండలంలోని ఇంటూరు గ్రామంలో శుక్రవారం సన్మాన సభ నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ పొన్నూరు నియోజక వర్గానికి చెందిన షేక్ మస్తాన్ పదో తరగతి వరకు ఇద్దరం చదువుకోవడం జరిగింద న్నారు. ఆయన మిలటరీకి వెళ్లి భారతదేశానికి అనేక సేవలు అందించారు. ఆయన సేవలు గుర్తించి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సిం గ్ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఇం టూరు గ్రామంలో సన్మానం చేయడం జరిగిం దన్నారు. భారత దేశం కోసం రక్షణ శాఖలో పని చేసి వారిని గౌరవించుకోవాల్సిన బాధ్యత ఉంద న్నారు. అందువల్ల ఆయనకు సన్మానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సాంబరెడ్డి, జోగి రెడ్డి, సత్యనారాయణ శివశంకర్, కె.లోకేష్, వి.రఘునాథ్, వినోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలివే

కొల్లూరు మండలంలో...

కొల్లూరు: స్థానిక సబ్‌స్టేషన్ పరిధిలోని 33/11 కేవీ లైన్‌లు మరమ్మతుల దృష్ట్యా ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలి పివేస్తున్నట్లు విద్యుత్ సబ్‌స్టేషన్ ఏఈ కుర్రా సుధా కర్‌బాబు కొల్లూరు సబ్ స్టేషన్ పరిధిలోని కొల్లూ రు, గాజుల్లంక, పెసర్లంక, ఆవులవారిపాలెం, దోనే పూడి, కోటిపల్లి, చినపులివర్రు, రావికంపా డు, క్రాప, తాడిగిరిపాడు, బొద్దులూరుపాడు, యాదవ పాలెం, వేమూరు మండలంలోని అబ్బనగూడవల్లి, కుచ్చళ్లపాడు, వెల్లబాడు గ్రామాలతోపాటు, పోతా ర్లంక ఎత్తిపోతల పథకంకు 6 గంటలు పాటు సర ఫరా నిలిపివేయబడుతున్న కారణంగా వినియోగ దారులు గమనించి తమకు సహకరించాలని కోరారు.

రేపల్లె, భట్టిప్రోలు పరిధిలో...

రేపల్లె: విద్యుత్ మరమ్మతుల నేపథ్యంలో ఈ నెల 11వ తేదీ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గం టల వరకు రేపల్లె పట్టణం, మండలంలోని అన్ని గ్రామాల్లో, భట్టిప్రోలు మండలంలోని అన్ని గ్రామా ల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఆ శాఖ డిప్యూటీ ఈఈ డి.శ్యామ్ సుధాకర్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

భట్టిప్రోలులో...

భట్టిప్రోలు: 132/33 కెవీఎస్ఎస్ రేపల్లెలో మరమ్మ తుల కారణంగా రెండవ శనివారం ఉదయం 9 గం టల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు రేపల్లె పట్టణం, రేపల్లె రూరల్‌లో అన్ని గ్రామాలు, భట్టి ప్రోలు మండలంలో అన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని డీఈఈ డి.శ్యామ్ సుధాకర్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

ఎంపీపీ వనజ



బాలికలకు బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ వనజ, ఎంపీడీవో శ్రీనివాసరావు

కర్లపాలెం: బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీపీ యారం వనజ చెప్పారు. శుక్రవారం మం డల పరిషత్ కార్యాలయంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. బాలికా దినోత్సవం సందర్భంగా వివిధ పాఠశా లల్లో బాలికలకు నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలకు ఎంపీపీ వనజ, తహసీల్దార్ షాకీర్ పాషా, ఎంపీడీవో శ్రీనివాసరావులు బహుమతులు అందజేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలింతలకు పౌష్టికాహారం అందజేసి గర్భిణులకు సీమంతాలు చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ వనజ మాట్లా డుతూ కౌమార దశలో ఉన్న బాలికలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని చెప్పారు. తహసీల్దార్ షాకీర్ పాషా మాట్లాడుతూ బాల్య వివాహాలను నిర్మూలిం చాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎంపీ డీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలికలు శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం సర్పంచ్ నక్కా లలితకు మారి, కార్యదర్శి సునీత, ఎంపీ రాజుపాలెం ఉన్నత పాఠశాల హెచ్ఎం విజయ భాస్కర్‌రెడ్డి, ఎంఈవో విజయశ్రీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు సౌజన్య, శేషకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు, బాలికలు పాల్గొన్నారు.

• రావడం-వెళ్లడం.. అంతా వారిష్టం!



అమర్తలూరు మండలంలోని ప్యాపర్రు గ్రామ సచివాలయానికి పంచాయతీ కార్యదర్శి నియామకం అవలేదు. దీంతో గ్రామ సచివాలయం పనిచేసే డిజిటల్ అసిస్టెంట్, ఇంజనీ రింగ్ అసిస్టెంట్, సోషల్ వెల్ఫేర్, సర్వేయరు, వీఆర్వో ఎప్పుడు వస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో గ్రామ సచివాలయంలోని సీట్లు అన్నీ ఇదిగో ఇలా ఖాళీగా ఉన్నాయి,. సచివాలయాల ద్వారా ప్రజలకు సేవలు అందించాల్సిన అధికారులు ప్రజలకు అందుబా టులో ఉండటం లేదు. వీరిపై అధికారుల పర్యవేక్షణ లోపించడం వల్ల సిబ్బంది పనితీరు ఇష్టారాజ్యంగా మారిందని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో మండల ఉన్నతాధికారులు దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

–అమర్తలూరు(వేమూరు)

నేడు సచివాలయ ఉద్యోగుల ఆత్మగౌరవ సదస్సు

తెనాలి: గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగుల ఆత్మగౌరవ సదస్సు శనివారం తెనాలిలో జరగనుం ది. డెమోక్రటిక్ ఏపీజీఎస్‌డబ్ల్యుఎస్ ఎంప్లాయీస్ జేఏసీ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు స్థానిక బస్‌స్టేషన్ దగ్గర్లోని గ్రాండ్ సామ్రాట్ హోటల్ ఫంక్ష న్‌హాలులో జరుగుతుందని నిర్వాహకులు తెలియజే శారు. అసోసియేషన్ రాష్ట్ర జేఏసీ చైర్మన్ జి.జోసెఫ్ కిషోర్, రాష్ట్ర కో-ఆర్డినేటర్, ఏపీ స్టేట్ డిటిజల్ అసి స్టెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.సతీష్ హాజర వుతారని వివరించారు. అసోసియేషన్ భవిష్యత్ కార్యాచరణ వివరిస్తారని ప్రకటిస్తారని తెలిపారు.

పరిశుభ్రత.. పచ్చదనంతో గ్రామాలు సుభిక్షం



అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ నరసింహారావు

కొల్లూరు : పరిశుభ్రత.. పచ్చదనం పెంపొందించడా నికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా గ్రామాలను ఆరోగ్యవంతమైన సుభిక్ష పంచాయతీలుగా తిర్చిదిద్ద వచ్చునని ఎంపీడీఓ కె. నరశింహారావు సూచించారు. శుక్రవారం ఎల్ఎస్‌డీజీఎస్ గోల్స్‌లో భాగంగా థీమ్ 5 క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్‌లకు సంబంధించి కొల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహిం చిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో తడి చెత్త, పొడి చెత్త ఇంటి వద్దనే వేరుచేసి ఇచ్చేలా సీఆ ర్‌పీల ద్వారా, గ్రామ సభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచిం చారు. స్వచ్ఛరథం ద్వారా డ్రై వేస్ట్ కలెక్షన్ గురించి వివరించారు. ప్రతి పం చాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనులు నిర్వహణకు ప్రాధాన్యత ఇచ్చి గ్రామా లను పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు.

సంతకాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు



మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు

అమర్తలూరు (వేమూరు): కూటమి ప్రభుత్వం మెడి కల్ కళాశాలను ప్రవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు కార్యక్రమం విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ నియోజక వర్గం సమన్వయకర్త వరి కూటి అశోక్‌బాబు తెలిపారు. అమర్తలూరు మం డలంలోని ప్యాపర్రు గ్రామంలో వైఎస్సార్ సీపీ కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు గడ్డిపాటి హేమచంద్ర శ్రీనివాస్ అధ్వర్యం నిర్వహించారు. కోటి సంతకాలు స్వీకరణ కార్యక్రమం విజయవం తం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు పరిశీలకుల నిర్మా ణం కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. నియోజక వర్గం నుంచి మండలస్థాయి, గ్రామ స్థాయి పరిశీలకులను నియామకం చేయడం జరి గిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి ప్రభుత్వం హయాంలో జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాలు నిర్మాణం కార్యక్రమం చేపట్టా రు. కొన్ని మెడికల్ కళాశాలు పూర్తి చేశారు. మరి కొన్ని వివిధ దశలో ఉన్నాయి. వాటిని కూటమి ప్రభుత్వం పూర్తి చేయకుండా ప్రవేటీకరణ చేసేం దుకు రంగం సిద్ధం చేసింది. ప్రవేటీకరణ వ్యతిరే కిస్తు అనేక కార్యక్రమం చేపట్టడం జరుగుతుంద న్నారు. శుక్రవారం నుంచి మెడికల్ కళాశాలలు ప్రవేటీకరణ వ్యతిరేకంగా గ్రామాల్లో రచ్చ బండ కార్యక్రమం ద్వారా కోటి సంతకాలు సేకరణ చేయ డం జరుగుతుందన్నారు. నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలో రచ్చ బండ కార్యక్రమాలు నిర్వ హించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో కోగంటి లవకుమార్, షేక్ ఇమామ్ హుస్సేన్, చిలుమూరు రామోహనరావు, పోతర్లంక సురేష్, జల్లి జోషికాంత్, గుమ్మడి రవిరాజా, మానుకొండ నాయుడమ్మ, బొట్ట మోషే, దత్తు, తెనాలి ప్రవీణ్ కుమార్, కుమారి స్వామి, అంబటి రామోహన రావు, అశోక్, ప్రతాప్, పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జంగం జోసఫ్ చార్లెస్‌కు నివాళి

భట్టిప్రోలు: భట్టిప్రోలు మండలం పల్లెకోన గ్రామా నికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు జంగం జోసఫ్ చార్లెస్ అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. శుక్రవారం చార్లెస్ మృ త దేహాన్ని అశోక్ బాబు సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అశోక్ బాబుతో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు అభి మానులు పాల్గొని చార్లెస్‌కు ఘన నివాళులర్పించారు.

కార్యకర్త ఇంటికి వెళ్లి... పరామర్శించి...

చుండూరు(వేమూరు): చుండూరు మండలంలోని వలివేరు గ్రామంలోని అరమళ్ల సాంబరెడ్డి గుండె అపరేషన్ చేయించుకున్నారు. శుక్రవారం వైఎస్సార్ సీపీ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ పందిపాటి ఏసు, జడ్పీటీసీ దాట్ల సౌజన్య మోహన్ రెడ్డి, గాదె శివరా మకృష్ణ రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కల్తీ మద్యం కారకులపై చర్యలు చేపట్టాలి

వైఎస్సార్ సీపీ నియోజక వర్గ సమన్వయకర్త అశోక్‌బాబు

చుండూరు (వేమూరు): కల్తీ మద్యం వెనుక ఉన్న వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని నియో జక వర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు తెలిపారు. చుండూరు మండలంలోని వలివేరు గ్రామంలో కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించారు. వేమూరు ఎక్సైజ్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించడం జరుగు తుందన్నారు. నియోజక వర్గంలోని కార్యకర్తలు అధిక సంఖ్యలో కదలి వచ్చి ధర్నా విజయవం తం చేయాలని ఆయన కోరారు. మెడికల్ కళాశా లలు ప్రవేటీ కరణకు వ్యతిరేకంగా కోటి సంత కాలు కోసం రచ్చబండ కార్యక్రమం నిర్వహిం చాలని ఆయన కోరారు. ఈ నెల 10వ తేదీ నుం చి 22వ తేదీ వరకు గ్రామాల్లో రచ్చబండ కార్య క్రమం నిర్వహించాలన్నారు. రచ్చబండ కార్యక్ర మంలో కోటి సంతకాలు సేకరణ చేయాలని ఆయన సూచించారు. ఈ నెల 28వ తేదీన నియోజక వర్గం స్థాయిలో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. వైఎస్సార్ సీపీ కార్యకర్తకు ఎలాంటి ఇబ్బంది కలిగిన వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి బాధ్యత వహించడం జరుగుతుందన్నారు. ప్రతి కార్యకర్త భద్రత కోసం మాజీ ముఖ్యమం త్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ క్యూర్ కోడ్ గురించి వివరించారు. ఈ కార్యక్ర మంలో అనపురెడ్డి రఘురామి రెడ్డి, ఎంపీపీ జాలాది రూబేను, జడ్పీటీసీ దాట్ల సౌజన్య, గాదె శివరామ కృష్ణా రెడ్డి, దాట్ల మోహన్ రెడ్డి, పంది పాటి ఏసు, దుండి పాలెం గ్రామ సర్పంచ్ భగవ ద్గీత, గోపాల రాము, గాజులవర్తి సుదీర్, పం దిపాటి వెంకయ్య, అమర్తలూరు ప్రవీణ్, చీడే పూడి సాంబరెడ్డి, జి.సాంబయ్య, విప్పల వెం కటరామి రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలలో పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ



విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేస్తున్న దాత వెంకటేశ్వరరావు పక్కన హెచ్ఎం ఆరి ఫున్నీసా

భట్టిప్రోలు: మండల కేంద్రానికి చెందిన నందం వెంకటేశ్వరరావు తండ్రి రోహిణి చంద్రశేఖర రావు (శంకర్రావు) 25వ వర్ధంతి పురస్కరించుకొని శుక్రవారం స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠ శాల (ఉర్దూ)లో ఒకటి నుంచి ఐదో తరగతి చదువు తున్న విద్యార్థులకు పుస్తకాలు స్టేషనరీ అందజే శారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యా యులు ఉన్నారని, ఇది తల్లిదండ్రులు గమనించు కోవాలని కోరారు. ప్రైవేటు పాఠశాలల్లో చదువు దూరపు కొండలు వంటిదని, అక్కడ తల్లిదం డ్రుల జేబులు ఖాళీ అవుతాయన్నారు. ప్రభు త్వం అమ్మకు వందనం, యూనిఫాం, పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఇలా ఎంతో ఉపయోగాలు ఉంటాయని, విద్యార్థులను తల్లి దండ్రులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకో వాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు ఆరిపున్నీసా, బీటెక్ విద్యార్థి నందం దుర్గా చంద్రశేఖర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు వితరణ



పూర్వ విద్యార్థులు అందజేసిన క్రీడా దుస్తులతో క్రీడాకారులు, పూర్వ విద్యార్థులు

కొల్లూరు: పాఠశాలలో విద్యను అభసిస్తూ, క్రీడ లలో రాణించే క్రీడాకారులకు తమ వంతు సహ కారంగా పూర్వ విద్యార్థులు క్రీడా దుస్తులను విత రణగా అందజేసినట్లు పాఠశాల వ్యాయామోపా ధ్యాయుడు పెదపూడి నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం కొల్లూరు బాలురోన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా 1972-73 విద్యా సంవత్సరంలో విద్యను అభ్యసించిన పదో తరగతి విద్యార్థులు 24 మంది ప్రస్తుత విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేశారు. ఈసందర్భంగా దాతలు గ్రామీణ ప్రాంత విద్యా ర్థులు చదువులలో రాణించడంతోపాటు, క్రీడ లలో సైతం ఉత్తమ పతిభ కనబర్చి రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ కొమ్ము తులామాన్, పూర్వ విద్యార్థులు గుదిబండి రజనీకాంత్‌రెడ్డి, సూర్యదేవర భరత్ కుమార్, భాగవతుల సూర్యనారాయణ మూర్తి, మొవ్వ శశిధర్, గాడేపల్లి రామకృష్ణ, సూర్యదేవర శివాజీ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు అభినందన



తెనాలి: పట్టణ మున్సిపల్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జె.రామఅప్పల నాయుడును శుక్రవారం ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. గతంలో తెనాలి మునిసిపాలి టీ రాష్ట్రంలో అన్ని విధాల ముందంజలో ఉందన్నారు. పచ్చదనం- పరిశుభ్రత లోను, రోడ్లు-మురుగు కాలు వలు-పార్కుల నిర్వహణలోనూ తెనాలి పట్టణం కేం ద్ర-రాష్ట్రప్రభుత్వాల మెప్పు పొంది, పలు బహుమ తులు అందుకుందని గుర్తుచే శారు. తెనాలి పట్టణ గత వైభ వాన్ని నిలబెట్టేలా,ప్రజలకు మరింత మెరుగైన సేవలం దేలా, నూతన కమిషనర్ అప్పలనాయుడు కృషి చేయాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. పట్టణ ప్రజలందరి మెప్పు పొందేలా, పట్టణ గత వైభవాన్ని పునరుద్ధరించేలా ప్రజలకు సేవలు అం దిస్తానని ఈ సందర్భంగా కమిషనర్ చెప్పారు.